నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

బుధవారం 4 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 4, 2023
JANAGAON
పేజీలు : 12
PAGES




జిల్లా కేంద్రంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న బతుకమ్మ చీరెలు



సోషల్ మీడియా ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- ఓటమి భయంతోనే కాంగ్రెస్, బీజేపీ అసత్య ప్రచారం
- వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి
- బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి
- డివిజన్ కేంద్రంలో సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనం

3లో

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని, ఈ క్రమంలోనే సర్కారుపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సోషల్ మీడియా వారియర్స్‌కు పిలుపునిచ్చారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, రెడ్కో చైర్మన్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని, ఓటమి భయంతో ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించని కాంగ్రెస్, బీజేపీలు మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయని, వాటిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని చెప్పారు.

-స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 3

## ఆడబిడ్డలకు సర్కారు సారె

### జిల్లాకు చేరిన 1.80 లక్షల బతుకమ్మ చీరెలు

### జిల్లాలో నేటి నుంచి చీరెల పంపిణీ

- 25 రంగులు, 25 డిజైన్లు.. 525 వెరైటీలు
- సిరిసిల్ల, పోచంపల్లి నేత కార్మికులతో తయారీ
- జిల్లా వ్యాప్తంగా 1,78,086 మంది లబ్ధిదారులకు అందనున్న కానుక

7లో





తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు ఎప్పటిలాగే సర్కారు కానుక అందించనున్నది. ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈసారి కూడా మహిళలకు చీరెలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. సిరిసిల్ల, పోచంపల్లి ప్రాంతాల్లోని నేత కార్మికులు 25 రంగులు, జరీతో పాటు 25 డిజైన్లలో ఎంతో నైపుణ్యంతో తయారు చేసిన చీరెలను పంపిణీ చేయనున్నది. అధికారుల సర్వే ప్రకారం జిల్లాలోని 12 మండలాల్లో 2,09,513 మంది మహిళలున్నట్లు వెల్లడైంది. ఇందులో తెల్లరేషన్ కార్డు కలిగిన వారు 1,78,086 మంది ఉన్నట్లు నిర్ధారించారు. వీరందరికీ సద్దుల బతుకమ్మ వేడుకల కోసం నేటి నుంచి సర్కారు సారె అందించేలా అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎప్పటిలాగే ఈసారి కూడా 18 ఏళ్లు నిండిన యువతులకు సైతం పంపిణీకి ఏర్పాట్లు చేశారు.

-జనగామ చౌరస్తా, అక్టోబర్ 3

## దేవరుప్పుల.. బీఆర్ఎస్‌కు కంచుకోట



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- అభివృద్ధిలో ముందు వరసలో నిలుపుతా..
- నన్ను నమ్మి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత
- కోలుకొండలో కాంగ్రెస్‌కు కాలం చెల్లింది
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కాంగ్రెస్, టీడీపీల నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరిక

8

## ఇస్మార్ట్ పోలీసింగ్

- కార్పొరేట్ హంగులతో హనుమకొండ మాడల్ పోలీస్‌స్టేషన్
- వేగంగా ప్రజలకు చేరువై.. సత్వర న్యాయమే లక్ష్యం
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
- 5ఎస్ సిస్టం, ఈ-ఫైల్స్ విధానం అమలు

- మధ్య పేజీలో



## ఉక్కు ఫ్యాక్టరీకి ఉరి?

- బయ్యారం స్టీల్‌ప్లాంట్‌పై నోరు మెదపని ప్రధాని మోదీ
- విభజన హామీని నెరవేర్చడంలో కేంద్రప్రభుత్వం విఫలం
- పరిశ్రమ కోసం తొమ్మిదేళ్లుగా నిరీక్షణ
- కేంద్రం తీరుపై తెలంగాణ ప్రజల మండిపాటు
- ప్రధాని నిజామాబాద్ పర్యటనతో చర్చనీయంగా అంశం
- మా బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించేదెప్పుడంటూ ట్విట్టర్ వేదికగా ప్రధానికి మంత్రి కేటీఆర్ సూటి ప్రశ్న

IV